# ముత్తంగి ఓఆర్ఆర్ జంక్షన్‌లో తీవ్ర ట్రాఫిక్ జామ్

- జాతీయ రహదారి విస్తరణ పనులతో సమస్య
- ఈ నెల 16న ట్రాఫిక్‌లో ఇరుక్కున్న కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు

పటాన్‌చెరు రూరల్, ఏప్రిల్ 20 : ముత్తంగి ఓఆర్ఆర్ జంక్షన్‌లో తీవ్ర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఆదివారం మధ్యాహ్నం ముత్తంగి ఓఆర్ఆర్ జంక్షన్‌లో భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ముత్తంగి జంక్షన్ నుంచి రుద్రారం వరకు జాతీయ రహదారి విస్తరణ పనులు జరుగుతుండటంతో వాహనాలకు అవంతరాలు ఎదురవుతున్నాయి. రోడ్డుకు ఇరువైపులా గుంతలు తవ్వడంతో వాహనాల ప్రయాణం నత్తనడకగా మారింది. వేలాది వాహనాలు గంటలకు ప్రయాణించే జాతీయ రహదారిపై వందల వాహనాలు వెళ్లే స్థాయిలోనే రోడ్డును కుదించారు. దీంతో వాహనాల వేగం మందగించి కిలోమీటర్ల మేర వాహనాలు నిలవడం సాధారణంగా మారింది. జంక్షన్‌తో పాటు రింగురోడ్డు పైన ను భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ట్రాఫిక్ జామ్ జరగడంతో ట్రాఫిక్ పోలీసులు రంగప్రవేశం చేసి పటాన్‌చెరు నుంచి సంగారెడ్డివైపు వస్తున్న వాహనాలను నిలిపివేసి రింగురోడ్డుపై నిలిచిపోయిన వాహనాలను ముందుగా వదిలారు. దీంతో రింగురోడ్డుపై ట్రాఫిక్ జామ్ ఫ్రీ అయ్యింది. ముత్తంగి జంక్షన్ నుంచి పటాన్‌చెరు వరకు వాహనాలు నిలిచిపోయాయి. ఈ ట్రాఫిక్‌జామ్‌ను అధికారులు క్లియర్ చేసేవరకు ప్రయాణికులు సమస్యలు ఎదుర్కొన్నారు.

### కేంద్ర మంత్రికి ట్రాఫిక్‌జామ్ తప్పలేదు..

ఈ నెల 16న గీతం యూనివర్సిటీకి వచ్చిన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు ముత్తంగి వద్ద జాతీయ రహదారిపై విస్తరణ పనుల కారణంగా ఏర్పడిన ట్రాఫిక్ జామ్‌లో ఇరుక్కున్నారు. అధికారులు నానా అవస్థలు పడి చాలాసేపటికి కేంద్రమంత్రిని రింగురోడ్డుపైకి ఎక్కించారు. అయినా అధికారులు సాధారణ ప్రజల ట్రాఫిక్ జామ్‌లను పట్టించుకోవడం లేదు. నగరం నుంచి అధికశాతం వాహనాలు ఐడీఏ పాశమైలారానికి ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వస్తుంటాయి. రింగురోడ్డు పైనుంచి కూడా వాహనాలు ఐడీఏ పాశమైలారం వస్తున్నాయి. ఈ వాహనాలను ఓఆర్ఆర్ సర్వీసు రోడ్డు ద్వారా కర్ధనూర్ వైపుగా మళ్లించి పాశమైలారం వైపుగా వెళ్లేలా చేస్తే సగం ట్రాఫిక్ క్లియర్ అవుతుంది. ఇప్పుడు వాహనాలన్నీ ఇస్నాపూర్ చౌరస్తాకు వెళ్లి పాశమైలారం వెళ్తుండటంతో ముత్తంగి హోటల్స్ ముందు, గ్రామం వద్ద, రిలయన్స్ ట్రెండ్స్ ఎదుట యూటర్న్ వద్ద ట్రాఫిక్ అధికంగా నిలిచిపోతున్నది. సాయంత్రం ఐడీఏ పాశమైలారం వాహనాలను కూడా కర్ధనూర్ కొత్త రోడ్డునుంచి పటాన్‌చెరుకు మళ్లిస్తే సమస్య రాదు. ఐడీఏ పాశమైలారం నుంచి సంగారెడ్డి వెళ్లే వాహనాలను రుద్రారం గీతం యునివర్సిటీ ముందునుంచి పంపిస్తే ట్రాఫిక్ సమస్య తగ్గుతుంది. జిల్లా ట్రాఫిక్ అధికారులు ఈ సమస్యను పరిష్కరిస్తే వాహనాలు ట్రాఫిక్‌లో జామ్‌లో ఇరుక్కోవు. రోడ్డు విస్తరణ కాంట్రాక్టర్ రోడ్డును తవ్వి అక్కడ ఎలాంటి హెచ్చరిక బోర్డులు కానీ, వేగ నియంత్రణపై సూచికలు కానీ పెట్టట్లేదు. కనీసం డేంజర్ రిబ్బన్లు కూడా గుంతల వద్ద కట్టడం లేదు. సేఫ్టీకి రోడ్డు విస్తరణ కాంట్రాక్టర్ కానీ, ఎన్‌హెచ్ 65 అధికారులు కానీ ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వడం లేదు. వీటి ద్వారానే ప్రమాదాలు జరిగి గంటల కొద్ది వాహనాలు నిలిచిపోతున్నాయి.


ముత్తంగి జంక్షన్‌లో ట్రాఫిక్ క్లియరెన్స్ కోసం ఒకవైపు వాహనాలను నిలిపివేసిన ట్రాఫిక్ పోలీసులు

## 'భూ భారతి' చట్టాలపై రైతులకు అవగాహన

పటాన్‌చెరు, ఏప్రిల్ 20 : భూ భారతి చట్టాలపై రైతులకు అవగాహన కలిపించేందుకు రెవెన్యూ మండల స్థాయిలో సదస్సులు నిర్వహిస్తున్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో 28న జిన్నారం, 29న పటాన్‌చెరు, రామచంద్రపురం, 30న అమీన్‌పూర్, గుమ్మడిదల మండల కేంద్రాల్లో సదస్సులు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తుంది. ధరణి పోర్టల్ స్థానంలో ప్రభుత్వం భూభారతి చట్టం తీసుకువచ్చారు. మండల కేంద్రాల్లో నిర్వహించే సదస్సుకు రైతులు అధిక సంఖ్యల్లో పాల్గొని సమస్యలు తెలుపాలని రెవెన్యూ అధికారులు సూచిస్తు న్నారు. పెండింగ్‌లో ఉన్న భూసమస్యలు పరిష్కారానికి రైతులు సదస్సుకు రావాలని కోరుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

హత్నూర, ఏప్రిల్ 20 : రోడ్డుప్రమాదంలో ఒకరు మృతిచెందగా, మరో ఇద్దరికి గాయాలైన సంఘటన హత్నూర మండలం దేవులపల్లి శివారులో శనివారం రాత్రి చోటుచేసుకుంది. ఆదివారం హత్నూర పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మాధుర గ్రామానికి చెందిన నింగన్నగారి దశరథ (49) శనివారం రాత్రి తన వెంట కూలి పని కోసం వచ్చిన మహిళతో కలిసి దౌల్తాబాద్ నుంచి ద్విచక్రవాహనంపై స్వగ్రామానికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో దేవులపల్లి శివారులోకి చేరుకోగానే హత్నూర నుంచి ద్విచక్రవాహనంపై ఎదురుగా వస్తున్న వ్యక్తి దశరథ బైక్‌ను ఢీకొట్టాడు. వెంటనే చికిత్స నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లగా అప్పటికే దశరథ మృతిచెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## చికిత్స పొందుతూ విషమించి ఒకరి మృతి

పటాన్‌చెరు, ఏప్రిల్ 20 : రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయలైనట్లు పటాన్‌చెరు పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఈ నెల 19న పటాన్‌చెరులోకి భూపాల్‌రెడ్డి కాలనీ, బండ్లగూడకు చెందిన షేక్ ఇబ్రహీం (50), ఎండీ ఖాజా కలిసి కిష్టారెడ్డిపేట వైపు నుంచి పటాన్‌చెరు వైపు వెళ్తున్నారు. మార్గ మధ్యలో ఎల్లంకి కాలేజీ సమీపంలో కారు, స్కూటీని ఢీకొట్టింది. తీవ్ర గాయాలైన ఇద్దరిని చికిత్స నిమి త్తం పటాన్‌చెరు దవాఖానకు అక్కడి నుంచి శ్రీకార్ దవాఖానకు తరలించారు. చికి త్స పొందుతున్న షేక్ ఇబ్రహీం పరిస్థితి విషమించి ఆదివారం మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## ఘనంగా ఈస్టర్ వేడుకలు


కంగ్టి మండలం తుర్కవడలో శిలువ వద్ద భజనలు చేస్తున్న క్రైస్తవులు

కంగ్టి, ఏప్రిల్ 20 : కంగ్టి మండలంలోని ఆయాగ్రామాల్లో ఆదివారం క్రైస్తవులు ఘనంగా ఈస్టర్ పర్వదినాన్ని జరుపుకొన్నారు. ఈ సందర్భంగా శిలువగట్టు వరకు ఆధ్మాత్మిక గేయాలతో ఊరేగింపుగా తరలి వెళ్లారు. అనంతరం అక్కడ ప్రార్థనలు చేశారు. క్రైస్తవులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRL JUNIOR CIVIL JUDGE VIKARABAD DISTRICT AT: VIKARABAD
O.S. No: 407 OF 2021
Between:
Smt. P.Eshwaramma ... Plaintiffs
And
Boini Venkaiah & others ... Defendants
To,
Potharaju Raj Kumar S/o. Komuraiah, Aged about: 50 years, Occ: Agriculture, R/o. H.No. 4-4-3/3, Guru Nagar Colony, Sadashivapet Town & Mandal, Sanga Reddy Dist.
NOTICE
Please take notice that the plaintiffs named above has filed the above suit for Partition & separate possession and Injunction and the said matter is posted on 28.04.2025 for your appearance.
Therefore you are hereby informed to attend and appear before the Hon'ble court on 28.04.2025 at 10.30 am either in person or through an advocate, failing which the matter will be heard and decided in your absence.
"BY ORDER OF THE COURT"
Sd/- M.RAMA DEVI
B.SRINIVAS REDDY
Advocates
Off @ No. 9-137/2, Opp: Axis Bank National High Way, Patancheru Town & Mandal, Sanga Reddy District. Cell: 9100942224

IN THE COURT OF THE PRL JUNIOR CIVIL JUDGE VIKARABAD DISTRICT AT: VIKARABAD
I.A.No. 517 of 2021
In
O.S. No: 407 OF 2021
Between:
Smt. P.Eshwaramma ...Petitioners/Plaintiffs
And
Boini Venkaiah & others ...Respondents/Defendants
To,
Potharaju Raj Kumar S/o. Komuraiah, Aged about: 50 years, Occ: Agriculture, R/o. H.No. 4-4-3/3, Guru Nagar Colony, Sadashivapet Town & Mandal, Sanga Reddy Dist.
NOTICE
Please take notice that the Petitioners/plaintiffs named above has filed the above suit for Partition & separate possession and Injunction and the said matter is posted on 28.04.2025 for your appearance.
Therefore you are hereby informed to attend and appear before the Hon'ble court on 28.04.2025 at 10.30 am either in person or through an advocate, failing which the matter will be heard and decided in your absence.
"BY ORDER OF THE COURT"
Sd/- M.RAMA DEVI
B.SRINIVAS REDDY
Advocates
Off @ No. 9-137/2, Opp: Axis Bank National High Way, Patancheru Town & Mandal, Sanga Reddy District. Cell: 9100942224

## అర్హులను ఎంపిక చేయాలి


పంచాయతీ కార్మికులకు సామగ్రిని పంపిణీ చేస్తున్న ఎంపీవో మహేందర్‌రెడ్డి

కంది, ఏప్రిల్ 20 : అర్హులైన లబ్ధిదారులకే ఇందిరమ్మ ఇండ్లకు ఎంపిక చేయాలని ఎంపీవో మహేందర్‌రెడ్డి సూచించారు. ఆదివారం కంది మండల పరిధిలోని ఇంద్రకరణ్ గ్రామ పంచాయతీలో ఇందిరమ్మ కమిటీ సమావేశం నిర్వహించారు. కమిటీ సభ్యులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలన్నారు. అనంతరం పంచాయతీ కార్మికులకు సబ్బు లు, నూనె తదితర వస్తువులు పంపిణీ చేశారు. గ్రామా న్ని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పంచాయతీ కార్యదర్శి వాణి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు


దంపతులను సన్మానిస్తున్న ఇన్‌చార్జి ఎంఈవో కుమారస్వామి

జిన్నారం, ఏప్రిల్ 20 : సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని జిన్నారం మండల ఇన్‌చార్జి ఎంఈవో కుమారస్వామి అన్నారు. జిన్నారం మండలం కొడకంచి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు జయలక్ష్మి ఉద్యోగ విరమణ అభినందన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థుల మేథాశక్తిని పెంచే ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలని కొనియాడారు. హెచ్ఎంలు మృదుల, ప్రేమావతి, ఉపాధ్యాయులు మొగిలి మల, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉక్కిరి బిక్కిరి చేస్తున్న విషవాయువులు

జిన్నారం, ఏప్రిల్ 20 : బొల్లారం పారిశ్రామిక వాడలోని రసాయన పరిశ్రమలు విడుదల చేస్తున్న విష వాయువులతో ఉక్కిరి బిక్కిరికి గురవుతున్నామని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం వేళల్లో పలు పరిశ్రమల పొగ గొట్టాల నుంచి పెద్ద ఎత్తున వాతావరణంలోకి రసాయన విషవాయువులను విడుదల చేయడం పరిపాటిగా మారిందని వాపోతున్నారు. దీంతో ఘాటైన వాసనలు, పొగలు కమ్ముకోవడంతో కండ్లలో మంటలతో పాటు ఊపిరాడకుండా ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఆరోగ్యం విషయంలో పిల్లలు, వృద్ధులపై విష వాయువుల ప్రభావం తీవ్రంగా పడుతోందన్నారు. పీసీబీ అధికారుల నిర్లక్ష్యంతోనే పరిశ్రమలు విచ్చలవిడిగా విష వాయువులను విడుదల చేస్తున్నాయని స్థానికులు మండిపడుతున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న రసాయన పరిశ్రమలను వెంటనే చర్యలు తీసుకోవాలని పీసీబీ అధికారులను స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.


బొల్లారం పారిశ్రామికవాడలో రసాయన పరిశ్రమల నుంచి విడుదలవుతున్న విషవాయువులు

## ఓపెన్ స్కూల్ పరీక్షలు ప్రారంభం

సంగారెడ్డి కలెక్టరేట్, ఏప్రిల్ 20 : ఉమ్మడి మెదక్ జిల్లాలో ఓపెన్ స్కూల్ విధానంలో ప్రవేశం పొందిన అభ్యాసకులకు ఆదివారం వార్షిక పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. అభ్యాసకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు తిరిగి, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5.30 వరకు రెండు విడతల్లో పరీక్ష జరిగింది. ఓపెన్ స్కూల్ పదో తరగతికి సంబంధించి ఏర్పాటు చేసిన 9 పరీక్షా కేంద్రాల్లో ఉదయం జరిగిన తెలు గు పరీక్షకు 1323 మంది అభ్యాసకులకు, 1207 మంది హాజరయ్యారు. 116 మంది గైర్హాజరయ్యారు. దీంతో 91 శాతం హాజరు నమోదైంది. మధ్యాహ్నం జరిగిన సైకాలజీ పరీక్షకు ఇద్దరికి ఇద్దరు హాజరయ్యారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు ఏర్పాటు చేసిన 15 కేంద్రాల్లో ఉదయం జరిగిన హిందీ, తెలుగు, ఉర్దూ పరీక్షలకు 3257 మంది అభ్యాసకులకు 3023 మంది హాజరయ్యారు. 234 మంది గైర్హాజరయ్యారు. దీంతో 93 శాతం హాజరు నమోదైంది. మధ్యాహ్నం జరిగిన అరబిక్ పరీక్షకు 117 మందికి 105 మంది హాజరయ్యారు. 12 మంది గైర్హాజరయ్యారు. ఆ యా పరీక్షా కేంద్రాలను రాష్ట్రస్థాయి ఫ్లైయింగ్ స్క్వాడ్ బృం దంతో పాటు, డీఈవో, పరీక్షల కమిటీ పర్యవేక్షించింది.

## చరిత్రలో నిలిచిపోయేలా బీఆర్ఎస్ రజతోత్సవ సభ

వట్‌పల్లి, ఏప్రిల్ 20 : ఈనెల 27న వరంగల్ జిల్లాలో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవసభ చరిత్రలో నిలిచిపోతుందని రైతుబంధు సమితి మాజీ మండలాధ్యక్షుడు అశోక్‌గౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి శివాజీరావు అన్నారు. బహిరంగసభ విజయవంతం కో సం వట్‌పల్లిలో గోడలపై వాల్ రైటింగ్ చేశారు. 27న నిర్వహించనున్న సభకు అన్ని గ్రామాల నుంచి నాయకులు తరలివచ్చి సభను గ్రాండ్ సక్సెస్ చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నా యకులు శ్రీనివాస్‌గౌడ్, సంగమేశ్వర్, మోసిన్ పాల్గొన్నారు.



వట్‌పల్లిలో గోడలపై వాల్ రైటింగ్ చేస్తున్న నాయకులు

### నేడు సమీక్ష

గుమ్మడిదల, ఏప్రిల్ 20 : బీఆర్ఎస్ రజతోత్సవాలపై నేడు (సోమవారం) సమీక్షా సమావేశాన్ని నిర్వహించనున్నట్లు మండలాధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలోని చంద్రారెడ్డి గార్డెన్‌లో ముఖ్యనాయకులతో సమావేశం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి నియోజకవర్గ కో-ఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి హాజరు కానున్నట్లు వెల్లడించారు.

## ప్రమాదకరంగా గుంత


కొల్లూర్ నుంచి వెలిమెలకు వెళ్లే ప్రధాన రోడ్డు మార్గంలో కల్వర్ట్ వద్ద ఏర్పడిన గుంత

రామచంద్రాపురం, ఏప్రిల్ 20 : తెల్లాపూ ర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూర్ గ్రామం నుంచి ఈదులనాగులపల్లి గ్రామానికి వెళ్లే ప్రధాన రోడ్డు మార్గంలో పెద్ద చెరువుకి సంబంధించిన కల్వర్ట్ ఉంటుంది. వర్షపు నీరు రోడ్డు కింది నుంచి ప్రవహిస్తు ఉంటుంది. రోడ్డుకు పక్కనే బహుళంతస్తుల నిర్మాణాలు జరుగుతున్నాయి. రోడ్డు చిన్నదిగా ఉనప్పటికి నిత్యం వాహనాల రాకపోకలు ఎక్కువే. కొల్లూర్ నుంచి వెలిమెల వరకు వెళ్లేందుకు ఈ రోడ్డు మార్గమే ప్రధానం. అయితే కల్వర్ట్ ఉన్న ప్రదేశంలో రోడ్డుకి పక్కనే పెద్ద గుంత ఏర్పడింది. రాత్రి వేళల్లో ఆ గుంత కనబడని పరిస్థితిగా మారింది. స్థానికులు కాకుండా బయటవారు అక్కడ గుంత ఉన్న విషయం గ్రహించలేరు. రోడ్డుపై ఎదురెదురు రెండు వాహనాలు ఒకేసారి వస్తే వాహనం గుంతలో పడే ప్రమాదం ఉంది. రోడ్డుకి పక్కనే ఏర్పడిన గుంతకు మున్సిపల్ అధికారులు మరమ్మతులు చేసి అక్కడ సూచిక బోర్డును ఏర్పాటు చేస్తే ప్రమాదాలు జరుగకుండా నిలువరించే అవకాశం ఉంటుందని గ్రామస్తులు కోరుతున్నారు.

## చలో వరంగల్ పోస్టర్ ఆవిష్కరణ


రుద్రారంలో బీఆర్ఎస్ శ్రేణులు చలో వరంగల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న నేతలు

పటాన్‌చెరు రూరల్, ఏప్రిల్ 20 : రుద్రారంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు చలో వరంగల్ రజతోత్సవ బహిరంగ సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ నెల 27 వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ బహిరంగ సభకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పోస్టర్లతో ప్రచారం చేస్తున్నామని బీఆర్ఎస్ శ్రేణులు తెలిపాయి. నాయకులు వెంకట్, నవీన్‌గౌడ్, నరేశ్, ఖలీల్, శ్రీను, సంతు, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక


చంద్రయ్య స్వామిని సన్మానిస్తున్న సంఘం సభ్యులు

సంగారెడ్డి కలెక్టరేట్, ఏప్రిల్ 20 : ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో కొత్తగా ఏర్పడిన రాష్ట్ర నూతన కమిటీలో జిల్లా వాసులకు చోటు లభించింది. ఈ మేరకు రాష్ట్ర కమిటీలో ఎన్నికైన పలువురిని ఆదివారం సంగారెడ్డిలో ఘనంగా సన్మానించారు. బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అడ్వైజర్‌గా చంద్రయ్య స్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కిష్టయ్య, రాష్ట్ర కార్యదర్శిగా గోకుల్ కృష్ణను సన్మానించారు. ధూప దీప నైవేద్య సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన అడివి స్వామిని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ప్రభుగౌడ్, మల్లిఖార్జున పాటిల్, రాజేశ్వర స్వామి, డీసీసీబీ డైరెక్టర్ వెంకట రాములు, జీపీడీ రామేశ్వర్, విశ్రాంత తహసీల్దార్ గిరిజాపతి, మఠం ప్రభాకర్ స్వామి, బాబురావు, మఠం వినోద్, మఠం చంద్రశేఖర్, మఠం సిద్ధయ్య, డాక్టర్ మల్లికార్జున, జోతిష్యుడు నాగమల్లయ్య, విశ్రాంత ఎస్సై తదితరులు పాల్గొన్నారు.

## శుభాకాంక్షలు



మండల పరిధిలోని రాయిపల్లి(సి)లో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రత్నప్ప, ఇందూర్‌లో మాజీ సర్పంచ్ కంసమ్మ మణిక్యం ఇండ్లలో ఆదివారం జరిగిన శుభ కార్యాక్రమంలో మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట ఇందూర్ పీఏసీఎస్ చైర్మన్ హనుమంతు, మండలాధ్యక్షుడు విఠల్, వరం వైస్ చైర్మన్ తుకారం, మాజీ ఎంపీటీసీ నిరంజన్, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్, సలీం, నాయకులు మైయిబ్‌పాటిల్, మల్లేశం,అడివ్వయ్య, విష్ణువర్ధన్‌రెడ్డి, బస్వరాజుపాటిల్, మల్లుపాటిల్ ఉన్నారు.

-రాయికోడ్, ఏప్రిల్ 20


## రోడ్డుకు పూలందం


కవేలి-ఏడాకులపల్లి రోడ్డుకు ఇరువైపులా అందమైన పూలు

కోహీర్, ఏప్రిల్ 20 : హరితహారం ద్వారా తొమ్మిదేండ్ల కింద నాటిన మొక్కలు ఏపుగా పెరిగాయి. కవేలి-కోహీర్, కవేలి- ఏడాకులపల్లి గ్రామాల ప్రధాన రోడ్లకు ఇరువైపులా ఉన్న గుల్మోహర్ చెట్లు పూలను విరబూస్తున్నాయి. ఆయా గ్రామాల రోడ్డుపై వెళ్తున్న వాహనదారులు అందమైన పూలను చూస్తూ పరవశించిపోతున్నారు.

## పండ్ల పరిశోధన కేంద్రం సందర్శన

జిన్నారం, ఏప్రిల్ 20 : జిన్నారం మండల కేంద్రం సమీపంలోని గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు ఆదివారం జిల్లా కేంద్రంలోని కొండా లక్ష్మణ్ బాపూజీ పండ్ల పరిశోధన కేంద్రాన్ని సందర్శించారు. పరిశోధనలపై విద్యార్థుల సందేహాలను శాస్త్రజ్ఞులు నివృత్తి చేశారు. పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మనూరు మండల పరిధిలోని బాదల్‌గావ్‌లో పంచలింగేశ్వర ఆలయంలో శివపార్వతుల కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఆశ్రమ పీఠాధి పతి కాశీనాథ్ బాబా పాల్గొని భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు.

-మనూరు, ఏప్రిల్ 20













